తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
14 సెప్టెంబర్ 2026
పేజీలు - 12

# మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం!

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పర్యావరణానికి పెను ప్రమాదం
- విష రసాయనాలతో నీటి కాలుష్యం
- జలచల జీవులు మృతి చెందే అవకాశం
- మానవాళి మనుగడకు పొంచి ఉన్న ముప్పు
- మట్టి వినాయక విగ్రహాల వాడకమే మేలు
- 'సిద్ధార్థ'లో 13 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహానికే పూజలు...
- 'కస్తూర్బా'లో మట్టి వినాయక విగ్రహానికే జై కొడుతున్న విద్యార్థినిలు, ఉపాధ్యాయినీలు....
- నేటి నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం....





**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్.... ఇది పర్యావరణానికి అత్యంత ప్రమాదకరం.. కానీ హానికరమైన రసాయనిక రంగులతో భారీ వినాయక విగ్రహాలు తయారవుతున్నవి. వీటిని నిమజ్జనం చేసినప్పుడు నీటి వనరులు కలుషితమై ప్రాణకోటికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అలాగే జలచరాలు, పశుపక్షాదులు, మనుషుల మనుగడకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దీనిపై ప్రతి ఒక్కరం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సర్వ విఘ్నాలు తొలగించే వినాయకుడిని మొక్కుతూ ఆ దేవుడి వల్లే హాని జరుగుతుందని అపవాదును తొలగిద్దాం. అందుకే మట్టి గణపతులను ప్రతిష్టించడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం.. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.. వినాయక చవితి సందర్భంగా ఊరూరా... వాడవాడలా... ప్రతిష్టించేందుకు గణేష్ విగ్రహాలను వ్యాపారులు సిద్ధం చేశారు. నగరాలు, పట్టణాలలో వినాయక విగ్రహాలను తయారు చేసి అమ్మకాలకు రెడీగా ఉంచారు. అయితే విగ్రహాలను ప్రమాదకర రసాయనాలు, రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేశారు. ఇలాంటి విగ్రహాలను ప్రతిష్టించడం... తర్వాత వాటిని నీటిలో నిమజ్జనం చేయడం వల్ల మానవాళికి, జలచరుల మనుగడతోపాటు ప్రకృతికి ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

### ప్రమాదకర రసాయనాల వినియోగం...

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాల్లో జిప్సం, సల్ఫర్, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి వాటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అవి అంత సులువుగా నీటిలో కరగక పోగా భూమిలోకి నీరు ఇంకా కుండా అడ్డుపడతాయని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో పాటుగా విగ్రహాలకు వేసే వివిధ రకాల రంగుల్లో సైతం సిలికాన్, పాదరసం, కాడ్మియం, సీసం, కర్బనం, మలిబ్దినం, ఆర్సనిక్, క్రోమియం వంటి లోహాలు ఉంటాయి. వీటితో తయారుచేసిన విగ్రహాలను వాడడంతో పాటు నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటిలో ఆమ్లత్వం బాగా పెరుగుతుంది. అంతేకాక లోహాల సాంద్రత పెరిగి నీటిలోని చేపలు, కప్పలు, జలచరజీవులకు శ్వాస ఆడక మృత్యువాత పడే అవకాశం ఉంది.

### మట్టి ప్రతిమలే మేలు...

బంక మట్టితో రూపొందించే విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. వినాయక ఉత్సవాలను నిర్వహించే భాద్రపద మాసంలో అన్ని చెరువులు నీటితో నిండి కళకళలాడుతుంటాయి. చెరువు దరిలో బంకమట్టికి కొదవ ఉండదు. దీంతో చేతిలో ఇమిడి విగ్రహాలతో మొదలుకొని కంక బొంగులు, జనపనార, గడ్డి, పీచు సహాయంతో మట్టి విగ్రహాలను తయారు చేయవచ్చు. వాటికి సహజ రంగులు అద్దితే ఆకర్షణతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలకు ఏమాత్రం తీసిపోవు. అలాగే మట్టి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసిన గంటలోపే కరిగిపోతాయి. పర్యావరణానికి కూడా ఎలాంటి హాని ఉండదు.

### 'సిద్ధార్థ' లో 13 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహానికే పూజలు...

మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో గత 13 సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహానికే పూజలు నిర్వహిస్తున్నారు. పాఠశాల ఆవరణలో వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాన్ని హన్మకొండ నుండి ప్రత్యేకంగా కొనుగోలు చేసి తీసుకువచ్చి ప్రతిష్టిస్తున్నారు. అనంతరం ప్రతిరోజు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు తొమ్మిది రోజులపాటు వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించి చివరి రోజు మిగతా 10లో..



## బసవరాజు సారయ్య, నాయిని రాజేందర్ రెడ్డిలకు కొండా సురేఖ కౌంటర్

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్13(జనం సాక్షి) :** మైక్ చూడక చాలా రోజులు అయిందని, మైక్ కనబడగానే ఊగిపోతున్నారు.బసవరాజు సారయ్య నా మీద పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తా అంటున్నాడు. ముందు మా అనుచరుల మీద కార్పొరేటర్‌గా గెలువు అంటూ మాజీ మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యకు కౌంటర్ ఇచ్చారు. ఆదివారం వరంగల్ నగరంలోని ఎంకే నాయుడు హోటల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కొండ సురేఖ మాట్లాడుతూ నాయిని రాజేందర్ రెడ్డి ఆనాడు వినయ్ భాస్కర్‌ను తట్టుకోలేక నియోజకవర్గంలోని కార్యక్రమాలకు మమ్మల్ని బతిమాలి తీసుకెళ్లేవాడు అన్నారు.భద్రకాళి ఆలయ పదవి విషయంలో హంగామా చేసిన నాయిని రాజేందర్ రెడ్డి, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా ఇనుగాల వెంకట్రాంరెడ్డి పదవి పోతే మౌనంగా ఎందుకు ఉన్నాడు? అంటూ ప్రశ్నించారు.

## జై జై గణేశా... జయమునివ్వు గణేశా..

- అదిలాబాద్ గణనాధుల ఘన చరిత్ర
- నిత్యాన్నదానం నిర్వహిస్తున్న మండపం దారులు.
- ప్రకృతి పండగ - ఆరోగ్యకరం ఈ గణపతి నవరాత్రులు



**మావల సెప్టెంబర్ 14(జనం సాక్షి):** ఆదిలాబాద్ జిల్లా లో వినాయక నవరాత్రులకు ప్రత్యేకత ఉంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత అంతటి ఘన కీర్తి ఆదిలాబాద్ జిల్లా సంపాదించింది. జిల్లాలో ఏటా వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఇందు లో భాగంగా పలుచోట్ల ప్రత్యేకంగా నిలుస్తూ ఆకర్షిస్తున్నాయి.

### నిల్చున్న చోటే నిమజ్జనం అవుతున్న మహా గణనాథుడు

జిల్లా కేంద్రంలోని కుమార్‌పేట్ కాలనీలో కొలువుదీరే నూతి మీది గణపతికి దశాబ్దాల చరిత్ర ఉంది. కుమార్ జనతా గణేష్ మండలి ఆధ్వర్యంలో 1979 నుంచి ఇక్కడ వినాయక ప్రతిమలను ప్రతిష్ఠిస్తున్నారు. ప్రతి ఏటా భారీ విగ్రహంతోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఆలయాల తరహాలో భారీ సెట్టింగ్‌లను ఏర్పాటు చేస్తారు. మండపం కిందనే బావి ఉండటంతో ఈ గణపతికి 'నూతి మీది గణపతి'గా పేరొచ్చింది. ఖైరతాబాద్ గణపతిని స్ఫూర్తిగా తీసుకుని 2018లో 47 అడుగుల లక్ష్మీ గణపతిని ప్రతిష్ఠించి, బావి నీటితో అక్కడే నిమజ్జనం చేయడం ప్రారంభించారు. ఇప్పటివరకు 15 పర్యాయాలు ప్రతిష్ఠించిన ప్రదేశంలోనే నిమజ్జనం నిర్వహించారు. నిమజ్జన శోభాయాత్రలో జిల్లాకేంద్రం నుంచి తొలుత బయలుదేరే గణపతిగానూ ప్రత్యేకత సాధించింది. గతేడాది 52 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించగా.. ఈసారి 50 అడుగుల మహాశాంతి మూర్తి గణపతిని కొలువుదీర్చనున్నారు. నిలువెత్తు విగ్రహాన్ని నిలుచున్న చోటే నిమజ్జనం చేయనున్నట్లు మండలి నిర్వాహకుడు తోట పరమేశ్వర్ తెలిపారు.

### నిత్య పూజలందుకునే కర్ర గణపతి

జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర మిగతా 10లో..

# చల్లగరిగె స్కూల్‌కు మహర్దశ..!

- భూపాలపల్లి నియోజకవర్గంలో ఏకైక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక
- రూ.11.50 కోట్లతో రూపురేఖలు మారనున్న జెడ్పీ హైస్కూల్
- కార్పొరేట్ స్థాయి వసతులకు శ్రీకారం



**చిట్యాల, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా వసతులు అందించే దిశగా చల్లగరిగె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ పట్టనుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగె పాఠశాలను భూపాలపల్లి నియోజకవర్గంలో ఏకైక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక చేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 11 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడంతో చల్లగరిగెతో పాటు పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భూపాలపల్లి నియోజకవర్గానికి మంజూరైన ఏకైక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను చల్లగరిగెకు తీసుకురావడంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవ తీసుకోవడం హర్షనీయం. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను అభివృద్ధి చేయనున్నారు.

**75 పాఠశాలలకు రూ.699 కోట్లతో పరిపాలనా అనుమతి:**
రాష్ట్ర వ్యాప్తంగా 75 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.699 కోట్ల 89 లక్షల 50 వేలతో పరిపాలనా అనుమతి ఇస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఈ నెల 5న ఆర్టీ నంబర్ 164తో జీవో జారీ చేశారు. మొత్తం వ్యయంలో 30 శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్ నుంచి, మిగిలిన 70 శాతం నిధులు ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు రుణం ద్వారా సమకూరనున్నట్లు పేర్కొన్నారు.

**ఒకే ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు..!**
చల్లగరిగె తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ఒకే ప్రాంగణంలో అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. డిజిటల్ తరగతి గదులు, అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ప్రయోగశాలలు, డిజిటల్ గ్రంథాలయం, విశాలమైన ఆటస్థలం, ఓపెన్ జిమ్, ఆర్ఓ మంచినీటి సౌకర్యం, సీసీ కెమెరాలతో భద్రతతో పాటు విద్యార్థులకు అవసరమైన ఆధునిక మౌలిక వసతులను కల్పించనున్నారు. నిర్మాణ పనుల బాధ్యతను తెలంగాణ విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థకు అప్పగించారు.

**ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యం..**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు..**
ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. స్కూల్ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం కోసం నియోజకవర్గానికి మంజూరైన ఏకైక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను చల్లగరిగెకు తీసుకురావడానికి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిని కలిసి ప్రత్యేకంగా విన్నవించినట్లు పేర్కొన్నారు. "రూ.11.50 కోట్లతో చల్లగరిగె పాఠశాల రూపురేఖలే మారబోతున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే ఉచితంగా అందించే అవకాశం కలుగుతుంది. త్వరలో టెండర్లు పూర్తి చేసి నిర్మాణ పనులను వేగవంతం చేస్తాం. ఇది చల్లగరిగెతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేసే కీలక నిర్ణయం" అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.



# ప్రజలకు చెరువుగా కాంగ్రెస్ పార్టీ పాలన

- వీరనాయణ పూర్ గ్రామము పై ప్రత్యేక దృష్టి
- సర్పంచు పుల్లూరి శ్రీధర్ రావు



**ఎల్క తుర్తి సెప్టెంబర్ 13( జనం సాక్షి)** ఎల్క తుర్తి మండలం వీరనారాయణ పూర్ గ్రామముపై ప్రత్యేక దృష్టి ఉందని ఈ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద పలు అభివృద్ధి పనులపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. అతి చిన్న గ్రామ పంచాయతీ అయిన వీరనారాయణ పూర్ ఉండగా వాటిలో ఆమ్లెట్ గ్రామం అయిన దగ్గోర్ల వారి పల్లె గ్రామానికి అండగా ఉంటూ వ్యవసాయ రంగంలో గాని ఆదాయ సమీకరణములో గానీ దగ్గోరి వారి పల్లె గ్రామస్థులకు చెదోడి వాదోడుగా ఉంటూ ఉండడం గమనర్హం. గ్రామ సర్పంచిగా దగ్గోరి పల్లెనుండి సర్పంచిగా ఎన్నికవ్వడం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నారు . ఈ నేపథ్యంలో. మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద నమోదు చేసి అభివృద్ధి చెయ్యడం విశేషం ఈ సందర్భంగా మండల పోరం అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు మాట్లాడుతూ.. లివీరనారాయణ పూర్ పైలెటు ప్రాజెక్ట్‌లి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామానికి 97ఇంద్రమ్మ ఇండ్ల ను సాంక్షన్ చెయ్యగా 3ఇండ్లు మాత్రం లబ్ది దారులు కట్టలేని పరిస్థితిలో ఉన్నందున హాల్లో ఉంచామని గ్రామానికి 55లక్షల సిమెంట్ రోడ్లు శాంక్షన్ చెయ్యగా ప్రస్తుతం 30 లక్షల వరకు పూర్తి చెయ్యగా 25లక్షల వర్క్ పెండింగ్‌లో ఉందని అన్నారు. కొత్త పనులకు ప్రత్యేక దృష్టి ఇటీవలే ప్రజా పాలనలో భాగంగా పల్లె పల్లెకు పొన్న శీ అన్న కార్యక్రమంలో భాగంగా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ వీర నారాయణ పూర్ గ్రామం గురించి పలు విషయాలు వెల్లడించాచి. గ్రామ పంచాయతీ పెండింగ్ రోడ్లు ఎస్ సి కాలనీతో పాటు ఇతర రోడ్ల మాటియు మట్టి రోడ్లు పొలాలకు వెళ్లేందుకు రైతులు ప్రజల సౌకర్యం కోసం చెక్ డ్యామ్ మరొక్క గ్రామస్తులకు నీటి ఎద్దడి లేకుండా కొత్త భావులు. మంచినీటి ప్లాంట్ తో పాటు విద్య వైద్యం కోసం ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చెయ్యాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టి కి తీసుకువెళ్లి ప్రతి ప్రధానలు పంపమని మీడియాతో శ్రీధర్ రావు ఈ సందర్భంగా అన్నారు. మా పాలక వర్గం. గ్రామ ప్రజలు యువకులతో కలిసి గ్రామాన్ని ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతున్నాం అని ఇది నా జీవిత లక్ష్యమని లక్షసాధన కోసం కృషి చేస్తానని సర్పంచి పుల్లూరి శ్రీధర్ రావు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎడ్ల అశోక్ ఎంపిక



**తొర్రూరు, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):**తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్యభట్ట హై స్కూల్‌లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎడ్ల అశోక్ ను తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. గత 15 సంవత్సరాలుగా ప్రైవేట్ విద్యారంగంలో గణిత శాస్త్రాన్ని బోధిస్తూ అశోక్ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా కృషి చేయడంతో పాటు, వారిలోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసి అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. గణితాన్ని సులభమైన పద్ధతుల్లో బోధిస్తూ విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించిన అశోక్, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.అవార్డు స్వీకరించిన ఎడ్ల అశోక్ మాట్లాడుతూ, విద్యారంగంలో తాను చేస్తున్న కృషిని గుర్తించి అవార్డు అందించిన తొర్రూరు లయన్స్ క్లబ్ సభ్యులకు, తనను ఈ అవార్డుకు నామినేట్ చేసిన ఆర్యభట్ట పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉన్నత భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని అశోక్ తెలిపారు.

## మండల గ్రామీణ వైద్యుల హడక్ కమిటీ ఎన్నిక
## కమిటీ కన్వీనర్‌గా చొప్పరి రాజయ్య



**మల్హర్, సెప్టెంబర్ 13( జనం సాక్షి )** తెలంగాణ ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కుక్కదపు అశోక్ అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, సంయుక్త కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్ హాజరై పలు అంశాలపై చర్చించారు. మండల కమిటీ పదవీకాలం ముగియడంతో జిల్లా ఆదేశాల మేరకు హడక్ కమిటీ నియామకం చేసినట్లుగా తెలిపారు.హడక్ కమిటీ కన్వీనర్ గా చొప్పరి రాజయ్య,కోకన్వీనర్‌గా దేనవేన సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా జంగిడి సమ్మయ్య,కోట నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతన కమిటీ నియామకం అయ్యేంత వరకు హడక్ కమిటీ కొనసాగునట్లుగా తెలిపారు. నూతన అధ్యక్షుడుగా పోటీలో ఉండాలనుకునే వారు గతంలో మండల అధ్యక్షుడుగా చేసినవారు. అనర్హులుగా పరిగణలోకి వస్తారని,కమిటీ నియామకం తేదీ త్వరలోనే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు వొన్న తిరుపతి రావు,లింగన్నపేట శ్రీదర్, బాపురావు, బండి సుధాకర్, కేశవ్,అజిత్, అజీమ్, చెంద్రయ్య, శంకర్,రాజు నాయక్, సంపత్, సంతోష్ పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

**ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య**



**మల్హర్, సెప్టెంబర్ 13( జనం సాక్షి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిచర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రజలందరికీ హృదయపూర్వక వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు దారులు, భక్తులు మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని ఆయన సూచించారు.మట్టి గణపతులను పూజించడం ద్వారా ప్రకృతి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. పండుగ సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలకు దూరంగా ఉండి, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని ఫాక్స్ చైర్మన్ పేర్కొన్నారు. మట్టి గణపతిని పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ వినాయక చవితి ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలతో పాటు అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**కుబీర్, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని జాంగాం గ్రామ శివారులో ఆదివారం విద్యుత్ షాక్‌తో వ్యవసాయ ఎద్దు మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బొమ్మిడి మల్లేష్‌కు చెందిన ఎద్దు పొలంలో మేత మేస్తుండగా, కిందపడి ఉన్న ఎల్‌టీ విద్యుత్ తీగను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించి, బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని వారు కోరారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వంచాలి

### ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మెడిసెమ్మ రాజు



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 13,(జనంసాక్షి )** జిల్లాలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఘనంగా నిర్వహించాలని గణేష్ ఉత్సవ సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మెడిసెమ్మ రాజు పిలుపునిచ్చారు. హిందువులంతా ఐక్యంగా, సంఘటిత శక్తితో ముందుకు సాగుతూ హిందూ సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని అన్నారు. గణేష్ ఉత్సవాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా యువతలో ఆధ్యాత్మిక భావన, సామాజిక బాధ్యత పెంపొందించేలా నిర్వహించాలని సూచించారు. యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో భాగస్వాములై ఆధ్యాత్మికతతో పాటు సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, జిల్లా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి సంస్థలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించే వరకు కోల్ ఇండియా మాదిరిగా జాతీయ సంఘాలకు సమాన హోదా కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య,ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక విఫలం చెందాయని,సింగరేణి వ్యాప్తంగా అపరిష్కృత సమస్యలు,పరిశ్రమ పరిరక్షణ,12వ వేతన కమిటీ ప్రధాన అంశాలపై కూడా స్పష్టత లేదని,సమస్యల పరిష్కారంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు.గుర్తింపు పొందిన కార్మిక సంఘం పదవీకాలం ముగిసిన తర్వాత కూడా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చర్చలకు ఒక సంఘానికి ప్రాధాన్యత ఇవ్వడం సముచితం కాదని అన్నారు.సింగరేణి వ్యాప్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వాస్తవ లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేసినారు.జాతీయ సంఘాలకు సమాన హోదా కల్పించాలని నేడు అన్ని గనుల మేనేజర్లకు,డిపార్ట్మెంట్ల అధికారులకు,ఏరియా జిఎంకు మెమోరాండం ఇవ్వనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి రాజారాం కిరణ్ కుమార్,జాయింట్ సెక్రెటరీలు జెల్ల తిరుపతి,అప్పాల బీరయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీలు మిట్ట మధుకర్,కనవేని సాగర,బుర్ర అరుణ్ కుమార్ గౌడ్,ఆఫీస్ సెక్రటరీ,పిట్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ సమస్యల పరిష్కారం కోసం

# 16న చలో ఐటీడీఏ ఉట్నూర్ ఆదివాసీ మార్చ్

- పెద్ద ఎత్తున తరలిరావాలి
- ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మధురాజ్ మడావి



**జైనూర్, సెప్టెంబర్13(జనం సాక్షి):** ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న చలో ఐటీడీఏ ఉట్నూర్ ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మధురాజ్ మడావిలి పిలుపునిచ్చారు. జైనూర్ మండల కేంద్రంలోని జామ్ని గ్రామం వద్ద ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో ఐటీడీఏ ఉట్నూర్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మధురాజ్ మడావి మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి, అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, భూమి, మౌలిక సదుపాయాలు తదితర అనేక సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఆదివాసీ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టపరమైన రక్షణలు సమర్థవంతంగా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ఆదివాసీ మార్చ్‌కు జైనూర్ మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మధురాజ్ మడావి కోరారు. ఆదివాసీ విద్యార్థులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలంతా ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని వివరించి, ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చైతన్యం కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ మార్చ్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆదివాసీ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడావి నాగోరావు, ఆదివాసీ విద్యార్థి సంఘం జైనూర్ మండల అధ్యక్షులు కుమ్ర సుధాకర్, తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు ఆత్రం మోతిరాం, గ్రామ పటేల్, గ్రామ పెద్దలు, ఆదివాసీ ప్రజలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ఘన విజయం



**ఖానాపూర్ రూరల్ 13 సెప్టెంబర్ ( జనం సాక్షి):** కరీంనగర్‌లో నిర్వహించిన సూపర్ ఫైటర్స్ కరాటే ఛాంపియన్షిప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో ఖానాపూర్ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. సూపర్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సురభి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించగా.ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు బొమ్మిడి హకుల్ రాజు మరియు మచ్చర్ల చరణ్ తేజ అత్యంత ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్స్ (స్వర్ణ పతకాలు) సాధించారు. అలాగే మహమ్మద్ అర్సలాన్ మరియు శివరాత్రి భరత్‌లు సిల్వర్ మెడల్స్ (రజత పతకాలు) కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాల కీర్తిని పెంపొందించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గాండ్ల కీర్తి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరాటే మాస్టర్ మచ్చ మనోహర్, ప్రధానోపాధ్యాయులు గోగుల రమేష్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాండూరులో గణేష్ ఉత్సవాల సమన్వయ సమావేశం

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: తాండూర్ సిఐ దేవయ్య



**తాండూర్, సెప్టెంబర్ 13(జనం సాక్షి)** రాబోయే వినాయక చతుర్థి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, చట్ట నిబంధనలకు లోబడి నిర్వహించాలని తాండూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సి.ఐ) దేవయ్య పిలుపునిచ్చారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ మరియు బెల్లంపల్లి ఏసీపీల సూచనలతో తాండూరు మండల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఒక ముఖ్యమైన అవగాహన సమన్వయ సమావేశం నిర్వహించారు. తాండూరు, మాదారం సబ్ ఇన్ స్పెక్టర్లు సౌజన్య, ప్రసాద్ రావు (ఎస్.ఐ) ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పోలీసు అధికారులు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మండపాల ఏర్పాటుకు సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా ప్రతి గణేష్ మండపం వద్ద, దాని పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, మండపాల వద్ద 24 గంటలూ భద్రతను పర్యవేక్షించేందుకు వీలుగా నిర్వాహకుల తరఫున బాధ్యతాయుతమైన వాలంటీర్లను నియమించుకోవాలని కోరారు.ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై పూర్తి నిషేధం ఉంటుందని, కోర్టు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిమిత శబ్దంతో కూడిన మైక్ సెట్లను మాత్రమే వాడుకోవాలని అధికారులు హెచ్చరించారు. మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తాత్కాలిక కనెక్షన్ల కొరకు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. పండగ సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినా లేదా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా 100 నెంబరుకు డయల్ చేయాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు.

# గిరిపల్లెల్లో భక్తిశ్రద్ధలతో 'జాగేయ్ మాతరి' వేడుకలు

### అంటూ వ్యాధులు తరిమికొట్టేందుకు, పంటలు బాగుండాలని కోరుతూ



**జైనూర్, సెప్టెంబర్11(జనం సాక్షి)** ఆదివాసీ గిరిజనుల ఆచార వ్యవహారాలకు ప్రతీక అయిన 'జాగేయ్ మాతరి' పండుగను పట్నాపూర్,లో ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు, చీడపీడలు ప్రవేశించకుండా, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ఈ సంప్రదాయ వేడుకను జరుపుకున్నారు. తెల్లవారుజామునే నిద్రలేచిన యువకులు, పెద్దలు ప్రత్యేకంగా అలంకరించిన వెదురు కర్రలను చేతబూని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తిరిగారు. "జాగేయ్ మాతరి జాగేయ్... రోగాలు, రొప్పులు పోవాలి" అంటూ గోండి సంప్రదాయ నినాదాలతో ఊరంతా మార్మోగించారు. అనంతరం గ్రామ శివారులోకి వెళ్లి, దుష్ట శక్తులు, వ్యాధులు గ్రామాన్ని దాటి వెళ్లిపోవాలనే నమ్మకంతో ఆ కర్రలను పొలిమేరల్లో విడిచిపెట్టారు. అనంతరం. అక్కడ ఉన్న ఔషధ గుణాలున్న మొక్కలను ఇంటికి తీసుకో వచ్చి ఇంటి ఆవరణలో ఉంచుతారు తీసుకొచ్చిన మొక్కలను వ్యాధులకు ఔషధంగా వాడుకుంటున్నామని ఆదివాసులు చెప్తున్నారు పూర్వకాలం నుంచి తాత ముత్తాతల నుంచి వచ్చిన మా సంప్రదాయమని ఆదివాసులు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ పూసం హనుమంతరావు మాట్లాడుతూ.. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కాపాడుకుంటూ, ప్రకృతిని, దేవతలను ఆరాధించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పూసం హనుమంతరావు, పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

- రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ డిమాండ్
- తాండూర్‌లో ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు




**తాండూర్, సెప్టెంబర్ 13(జనం సాక్షి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, ఈ మహత్తర పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థులకు బోధించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ డిమాండ్ చేశారు. తాండూరు మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, జమీందారులు, జాగీర్దారులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన మహత్తర ప్రజా పోరాటం తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిందని కొనియాడారు. వేలాది మంది రైతులు, కూలీలు, పేద ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణకు స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పించారని గుర్తుచేశారు. ఈ సాయుధ పోరాట చరిత్రను కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి కుట్రలను ప్రజాస్వామ్యవాదులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి: రైతులు నేటికీ ఎదుర్కొంటున్న భూ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కలవేన శంకర్ డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు సాగు భూమి కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న పట్టాలు మరియు భూ వివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాల సాధన కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నాయకులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, దాగం మల్లేష్, మండల కార్యదర్శి కొండు బాణేష్, సాలిగామా సంతోష్‌లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు శివలాల్ చేసిన సేవలు చిరస్మరణీయం



**నెరడిగొండ సెప్టెంబర్13(జనంసాక్షి):** శివలాల్ తమ స్వగ్రామమైన వెంకటాపూర్‌ను సేవలు అందించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. ఉపాధ్యాయుడిగా ఎన్నో సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి, ఇటీవల ఆగస్టు 31న పదవీ విరమణ పొందిన రూపావత్ శివులాల్ ఆదివారం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోటి ఉపాధ్యాయులు, అధికారులు, సహచరులు కుటుంబ బంధువులు శివలాల్‌ను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలాల్ అనే పేరులోనే 'సేవ' ఉందని, అదే స్ఫూర్తితో ఆయన విద్యారంగంలో తన వృత్తి జీవితాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ముఖ్యంగా అనేక మంది గిరిజన విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు విశేష కృషి చేశారని అన్నారు. విద్యార్థుల పట్ల ఆప్యాయతతో మెలుగుతూ, వారి విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన సేవలాల్ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని శివలాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత

## రావుల వరప్రసాద్



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 13,(జనంసాక్షి )** జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా మహాసభలు స్థానిక టి.ఎన్.జి.ఓ. భవన్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల వరప్రసాద్ మాట్లాడుతూ విద్య ప్రజల హక్కు అని, నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. దేశంలో 40 వేలకు పైగా పాఠశాలలు మూతపడటంతో పేదలకు విద్య దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ ఎఫ్.ఆర్.ఓ. మహ్మద్ నజీర్ ఖాన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అడవుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు. మహాసభల్లో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ రఫీక్, ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి నాయక్, కోశాధికారిగా వర్థోలి ముత్తన్నతో పాటు పలువురు వివిధ కమిటీలకు ఎన్నికయ్యారు.

### రైతాంగ సమస్యల పరిష్కారానికి

# 17న మండల కేంద్రాల్లో ధర్నాలు



**నెన్నెల, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఏఐకేఎంఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి తెలిపారు. 18న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు తమ సమస్యల పరిష్కారం కోసం 17న జరిగే ధర్నాల్లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని తిరుపతి పిలుపునిచ్చారు.

# వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబరు 13: (జనంసాక్షి )** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో నిర్వహించాలని సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## చెరువులో మృతి చెందిన బాలుర కుటుంబాలకు మోహన్ రావు పటేల్ పరామర్శ

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**కుబీర్, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** ఇటీవల కుబీర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు బాలురు డోడర్న చెరువులో మునిగి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో మృతి చెందిన బాలుర కుటుంబాలను మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ చైర్మన్, మోహన్ రావు పటేల్ ఆదివారం పరామర్శించారు. చెరువులో మునిగి కన్నుమూసిన గణేష్, సోఫియాన్, దేవిదాస్ కుటుంబ సభ్యులను ఆయన కలిసి, వారిని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆయా కుటుంబాలకు మోహన్ రావు పటేల్ తన వంతు సహాయంగా తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ.. అల్లారుముద్దుగా పెరుగుతున్న ముగ్గురు చిన్నారి బాలురు చెరువులో పడి మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఈ తీరనిలోటు ఏ శక్తీ భర్తీ చేయలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు మోహన్‌రావ్ ప్రజా ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ యోగితా కమలేష్, పార్డి (బి) సర్పంచ్ మడి ప్రవీణ్, నాయకులు పుప్పాల లింగం, వెంకట స్వామి, సంతోష్, వివిధ గ్రామాల నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## బురదలోనే అంగడి.. తైబజార్ వసూళ్లు మాత్రం పక్కా

### కొత్తపల్లి శనివారం సంతలో దారుణ దుస్థితి



**తాండూర్, సెప్టెంబర్ 13(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా కొత్తపల్లి గ్రామంలో నిర్వహించే శనివారం సంత ప్రస్తుతం వర్షాల కారణంగా పూర్తిగా బురదమయంగా మారింది. మార్కెట్ ఆవరణలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, సిమెంట్ రోడ్లు లేకపోవడం వల్ల అడుగు పెట్టాలంటేనే వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్రంగా జంకుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన స్థానిక అధికారులు, తైబజార్ (మార్కెట్ పన్ను) వసూళ్లు చేయడంలో మాత్రం ఎలాంటి ఆలస్యం చేయడం లేదని మార్కెట్ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.వ్యాపారాలు సాగక, అటు కొనుగోలుదారులు రాక శనివారం సంత వెలవెలబోతోంది. కనీసం బురద ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మొరం (మట్టి) లేదా రాళ్ల పొడి పోయించి తాత్కాలికంగానైనా దారి సుగమం చేయాలని వ్యాపారులు కోరుతున్నా స్థానిక యంత్రాంగం పట్టించుకోవడం లేదు. తదుపరి వారం కల్లా అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించకపోతే, శనివారం సంతలో తైబజార్ పన్నులు చెల్లించబోమని మరియు సంతను పూర్తిగా బహిష్కరిస్తామని స్థానిక వ్యాపార సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## లబ్ధిదారుల ఇంటికే స్మార్ట్ రేషన్ కార్డులు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. 9వ వార్డు మెంబర్ తోటకూరి రమేష్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఇంటింటికీ తిరిగి కార్డులు పంపిణీ చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్, యూత్ నాయకులు ఆకుల సంతోష్, కారుపోతుల విజయ్ పాల్గొన్నారు.

# భక్తితో మట్టి గణపతి.. బాధ్యతతో పర్యావరణ పరిరక్షణ

- అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 17వ ఏడాది మట్టి వినాయకులు, మొక్కల పంపిణీ
- ముఖ్య అతిథులుగా హాజరైన తాండూర్ సీఐ దేవయ్య, ఎస్సైలు ప్రసాదరావు, సౌజన్య
- రెండు రోజుల్లో 1,267 పర్యావరణహిత విగ్రహాల పంపిణీ లక్ష్యం




**తాండూర్,సెప్టెంబర్ 13(జనం సాక్షి)** పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావిస్తూ, తాండూర్ మండల కేంద్రంలోని ఐబి సెంటర్‌లో అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 17వ ఏడాది మట్టి గణపతులు మరియు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కేశెట్టి సంతోష్ కుమార్ (అభినవ) నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య, తాండూర్ ఎస్సై ప్రసాదరావు, మాదారం ఎస్సై సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు ఉచితంగా విగ్రహాలను, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, రసాయన మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించడం అంటే సంప్రదాయాన్ని కాపాడటమే కాకుండా ప్రకృతిని కాపాడుకోవడమేనని పిలుపునిచ్చారు. "ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది" అని పేర్కొంటూ, గత 17 ఏళ్లుగా నిరంతరాయంగా ఈ పర్యావరణ చైతన్య కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న అభినవ సంస్థ నిర్వాహకులను వారు ప్రశంసించారు. 1,267 మట్టి గణపతుల పంపిణీ: సంస్థ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం ఒకే రోజు 666 మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగ రోజైన సోమవారం మరో 601 విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. రెండు రోజుల్లో మొత్తం 1,267 పర్యావరణహిత విగ్రహాలను ప్రజలకు అందించడమే కాకుండా, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రణపాల మొక్కలను కూడా పంపిణీ చేశారు. మట్టి గణపతిని ఇంటికి తీసుకెళ్లే ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి సంరక్షించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. అభినవ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, "భక్తి మన సంప్రదాయం.. మట్టి గణపతి మన బాధ్యత.. మొక్క మన భవ్యత్తు" అనే నినాదంతో భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే తమ సేవా సంస్థ ప్రధాన లక్ష్యమని చెప్పారు. 17 ఏళ్లుగా ఈ కార్యక్రమానికి అండగా నిలుస్తున్న దాతలు, శ్రేయోభిలాషులు, వాసవి వనిత సభ్యులు మరియు స్థానిక ప్రజలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత ప్రతినిధులు కేశెట్టి సువర్ణ, మైలారపు అక్షయ, కాసం సునీత, బోనగిరి హేమలత, గందె శ్రీ విజయలక్ష్మి, తణుకు శంకరమ్మ, కోడిప్యాక మాధురి, అభినవ సంస్థ సభ్యులు సామ రమేష్, మైలారపు మధుసూదన్, గాదె కుమార్, చంద్రశేఖర్, సురేష్, సంతోష్, మహేష్, నవీన్, రాజన్న, సోషల్ వర్కర్ హబీబ్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు భరోసాగా బిఆర్ఎస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



**కాటారం , సెప్టెంబర్ 13 ( జనం సాక్షి):** కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లిలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి, వార్డు సభ్యుడు మానేం రాజబాపు తండ్రి మానేం మల్లయ్య దశదిన కర్మ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మానేం రాజబాపు కుటుంబ సభ్యులను పరామర్శించి, మల్లయ్య మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే కాటారం మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దుర్గం వెంకటస్వామి కుమారుడు దుర్గం జస్వంత్ ను పరామర్శించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్, పూర వెంకటేశ్వరరావు, పంథకాని.సడవలి కొండగొర్ల.వెంకటస్వామి, గాలి సడవళి, ఉప్పు సంతోష్, రామిల్ల రాజబాపు, కొండపర్తి రవి, చీమల వంశీ, వంగల రాజేందర్, జక్కు శ్రావణ్, కామిడి ప్రమోద్, గాజుల విక్రమ్ కుమార్, తైనేని సతీష్, ఊరగొండ లింగయ్య, మంథని మహేష్, ఎం డి ముబీన్, ఎం డి జమీర్, ఆత్కూరి బాలరాజు, దుర్గారావ్ మొండయ్య, రాజిరెడ్డి, గంట శ్రావన్, శ్రీరాముల రజినీ, కొండపర్తి మురహరి జిముడ. వంశీ, నూతి రాజు, టోనీ, అంతర్గం రాజబాపు, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు డాక్టర్ రాకేష్‌కు సన్మానం



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 13,(జనం సాక్షి ):** ఆదర్శనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలందించినందుకు గాజుల రాకేష్ డాక్టర్‌కు ఆగస్టు 15న కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే పదవీ విరమణ సందర్భంగా నామని ప్రభాకర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కుర్ర నరేష్, గౌరవాధ్యక్షుడు జి. దత్తాద్రి, కార్యదర్శి మోదేపు రాజేశ్వర్, తాళ్ల కిషన్, సబ్బని నాగేష్, బిట్లింగు ప్రసాద్, గంగుల భూమేష్, ఆడెపు భూమన్న, సగం ప్రకాష్, గడ్డం భోజన్న, పరికిపండ్ల గంగారం, పెంట శంకర్, గోదాస్తు మురళితో పాటు సంఘ గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- జనతా ట్రస్ట్ చైర్మన్ డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13( జనం సాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, జనతా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరానికి చెన్నారావుపేట మండలం నుండి సుమారు 677 మంది ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో మొత్తం 677 మంది కంటి పరీక్షలు చేయించుకోగా అవసరమైన 412 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. అలాగే తీవ్రమైన కంటి సమస్యలు, శుక్లాలు (క్యాటరాక్ట్) వంటి వ్యాధులతో బాధపడుతున్న 65 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి జనతా ట్రస్ట్, శంకర ఐఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, వైద్య సలహాలు అందించారు. కంటి ఆపరేషన్లు అవసరమైన 65 మందిని గుర్తించి జనతా ట్రస్ట్, శంకర ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంది గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిని వారి మిత్ర బృందాన్ని అభినందించారు, వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో యువత ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డా. రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్యం పొందలేని పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవడమే జనతా ట్రస్ట్ ప్రధాన లక్ష్యం అని డబ్బు లేక ఏ ఒక్క పేదవాడు కూడా వైద్యానికి దూరం కాకూడదని కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందించే వరకు మా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, విద్యా సహాయ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని, ప్రజా సేవలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. కంటి శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందానికి, జనతా ట్రస్ట్ సభ్యులకు, పెద్ద ఎత్తున హాజరైన ప్రజలకు డా. రాణా ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా సేవే సంకల్పంగా జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ బృందం, చెన్నారావుపేట మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుని మృతి పట్ల ప్రగాఢ సానుభూతి

## సర్పంచ్ జ్యోత్స్న సరీన్ రావు




**మల్హర్, సెప్టెంబర్ 13 ( జనం సాక్షి)** మండలంలోని కొండంపేట గ్రామంలోని 6వ వార్డు సభ్యుడు కోడిశాల మల్లేష్ ఆదివారం తెల్లవారుజామున హన్మకొండలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ బెల్లంకొండ జ్యోత్స్న సరీన్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మల్లేష్ మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబ సభ్యులకు సర్పంచ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# కొండమ్మ కుటుంబాన్ని పరామర్శించిన దావెర అనిల్ కుమార్



**దేవరుప్పుల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** దేవరుప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి నర్సయ్య, చిలుకూరి చంద్రమౌళి తల్లి చిలుకూరి కొండమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొండమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, ఉప్పుల ఉప్పలయ్య, తోటకూరి రమేష్, ఉప్పుల ప్రకాష్, జాకిర్, జక్కుల గంగరాజు, నల్ల యాదగిరి, కారుపోతుల విజయ్, రసాల మల్లయ్య, ఐలయ్య, రాములు, రవి, యుగేందర్, నరేష్, గనుపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



కేసముద్రం సెప్టెంబర్ 13 (జనం సాక్షి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కేసముద్రం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. సరస్వతి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో 300 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ శ్రీనివాసరావు భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల నిమజ్జనం సమయంలో జల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. గత 22 ఏళ్లుగా సరస్వతి జ్యువెలర్స్ యాజమాన్యం ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తుండటం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వినాయక చవితి ఉత్సవాలను మట్టి విగ్రహాలతోనే జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి జ్యువెలర్స్ యజమాని తంగెళ్లపల్లి భాస్కర్, మునిసిపల్ చైర్పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వార్డు కౌన్సిలర్లు బానోత్ అరుణ దేవేందర్, తరాల వీరేష్, ఆగె రాము, గోపాల మల్లారెడ్డి, తవిడిశెట్టి లక్ష్మయ్య, రఫీ, వినోద్ రాజు, గుల్లపల్లి రాజేష్, కీర్తి సుధాకర్, సామల నర్సయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి గణపతుల విగ్రహాల పంపిణీ



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో 14వ వార్డు కౌన్సిలర్ పెసరు కృష్ణవేణి - సారయ్య, ముగ్దుంపురం కిషోర్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే లక్ష్యంగా భక్తులకు ఉచితం గా గణపతులను ఇవ్వడం జరిగిందని అన్నారు. భక్తులు ఉత్సాహంగా మట్టి విగ్రహాలు తీసుకోవడానికి ముందుకువచ్చి పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఉత్సాహంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెసరు కృష్ణవేణి సారయ్య, ముగ్దుంపురం కిషోర్, గద్దాల శేఖర్, గట్టు సురేందర్, లత, అశోక్, పద్మ, కొంగరి రమేష్ వల్లాల పల్లవి, నిర్మల, సౌమ్య, రుద్రమదేవి, రమ, పెండ్యాల నరసయ్య, రాజమ్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తప్పులు ఉంటే సరిచేసుకోగలరు

- బొద్దుగొండ రైతు వేదికలో సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం.
- గూడూరు తహసీల్దార్ నాగ భవాని.



గూడూరు, సెప్టెంబర్13(జనంసాక్షి): అర్హత ఉన్న ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలెని గూడూరు తహసీల్దార్ నాగ భవాని సూచించారు. ఆదివారం గూడూరు మండలం బొద్దుగొండ గ్రామంలోని రైతు వేదికలో సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ నాగ భవాని హాజరై మాట్లాడుతూ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పేరును నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూసి, తప్పుగా ఉన్న వారి పేర్లను సరిచేసుకోవాలెనని తెలిపారు. అదేవిదంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు, ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. అలాగే ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. సర్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించి అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ కృష్ణ, ఉప సర్పంచ్ అపర్ణ, ఆర్ ఐ భరత్ కుమార్, గ్రామ పరిపాలన అధికారి నరేందర్, కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## సంబంధిత అధికార్ల అనుమతి తప్పనిసరి: సీఐ ముత్యం రమేష్



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 13(జనం సాక్షి ):-** వెంకటాపురం మండలంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి మండప నిర్వాహకులతోసమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్సవాల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను వారికీ వివరించారు. వినాయక మండపాల ఏర్పాటుకుఆన్లైన్ ద్వారా అనుమతి తీసుకోవాలని అన్నారు. ప్రతి మండపానికి సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు., లౌడ్ స్పీకర్ల వినియోగానికి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. డిజెలకు అనుమతి రాత్రి 10 గంటల వరకె పది తర్వాత లౌడ్ స్పీకర్లు వాడారదని అన్నారు. విద్యుత్ వైర్లు, స్తంభాలకు దూరంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు మేరకు క్రమశిక్షణ పాటించాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలు ప్రశాంత మైన వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై కె తిరుపతి రావు, పోలీస్ సిబ్బంది, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

### జన్నె యుగేందర్



**చిట్యాల, సెప్టెంబర్ 13(జనం సాక్షి ):**తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కళాకారులను ఆదుకుంటామని, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, మేనిఫెస్టోలో సైతం పొందుపరిచిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.నిన్న జరిగిన శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను ఆదుకుంటామని చెప్పడం కేవలం మాటలకే పరిమితం కాకుండా వెంటనే కార్యాచరణ చేపట్టాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ర్యాలీలు, రాస్తారోకోలు చేపడతామని, అవసరమైతే చలో రవీంద్రభారతి--ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని జన్నె యుగేందర్ హెచ్చరించారు. "తెలంగాణ కోసం పోరాడిన కళాకారులకు న్యాయం చేయాలి.. కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ చేపట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించడి

### పిఎసియస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి



**మహదేవపూర్ : సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ పట్ల తనకున్న బాధ్యతను చాటుతూ మహదేవపూర్ మండల పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఆదివారంనాడు అటవీ ప్రాంతంలో 200 మొక్కలు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వీరి వీరి గా మొక్కలునాటి వాటిని సంరక్షించుకోవాలని అవి పెద్ద పెరిగి వృక్షాలు అయి వాటి ద్వారా స్వచ్ఛమైన గాలి ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాయని అన్నారు. అలాగే మానవళికి మొక్కలను పెంచడం ఎంతో అవసరంఅని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం 200 మొక్కలు నాటడమే నా యొక్క లక్ష్యమని తెలిపారు.

## నెన్నెల ఎస్సై జగదీశ్వర్ రెడ్డికి ఘన సన్మానం




**నెన్నెల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి )** నెన్నెల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ రెడ్డిని సేవాలాల్ సేన లంబాడీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగ్లోత్ మల్లేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సై కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై జగదీశ్వర్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుగ్లోత్ మల్లేష్ నాయక్ మాట్లాడుతూ నెన్నెల మండలంలోని గిరిజన తండాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా లంబాడీ ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వారికి పోలీస్ శాఖ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. యువత చెడు వ్యసనాలు, అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా తండాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖ చేపట్టే ప్రజా అవగాహన కార్యక్రమాలకు సేవాలాల్ సేన తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నూతన ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నెన్నెల మండలంలో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు దారావత్ విజయ్ నాయక్, బుక్య రవీందర్ నాయక్, దారావత్ గణేష్ నాయక్, దారావత్ రాజు నాయక్, పాల్త్య శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి

### కళాకారుల సంఘం జిల్లా నాయకులు పంజరబోయిన శ్రీనివాస్



**గూడూరు,సెప్టెంబర్13(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన కళాకారులను ఆదుకొని ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని కళాకారుల సంఘం జిల్లా నాయకులు పంజర బోయిన శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల కోసం మేనిఫెస్టోలో పెట్టిన జీవోను వెంటనే అమలు పరచాలని,తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ రాష్ట్ర కళాకారుల సంఘంతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలు జరపాలని,లేని యెడల 33 జిల్లాల కళాకారులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని అన్నారు.

**కాలయాపన వద్దు కళాకారుల ఉద్యోగాలు ముద్దు:** తెలంగాణ ఉద్యమంలో గోసి గొంగడి వేసి ఊరురా తిరిగి పోరుపాటలతో తెలంగాణ ధూంధాం చేసి మా జీవితాలను త్యాగం చేసినటువంటి కళాకారులను ఆనాడు ఆట పాట ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తమదైన ముద్ర వేసిన పాత్ర కళాకారులది... అని అన్నారు. కానీ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలు సాంస్కృతిక సారథిలో ఇచ్చి చేతులు దులుపుకున్నారు... అసలైన అర్హులైన నిజమైన కళాకారులకు తీరని అన్యాయం జరిగిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా సాంస్కృతిక సారథిలో కేసులు వేయడం జరిగిందని, ఐన గతంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోక, కళాకారులకు మొండి చేయి చూపించిందని అన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిజమైన కళాకారులను గుర్తించి వారిని ఆదుకొని నెల రోజుల్లోనే వెయ్యి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి వదిలేసారని తెలిపారు. సంస్కృతిక సారధికి సంబంధించిన అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం,అర్హులైన కళాకారులను గుర్తించి తెలంగాణ సాంస్కృతిక సారథిలో కళాకారుల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...కళాకారులను ఆదుకుంటామని కాలయాపన మాటలు చెపుతున్నాడు తప్ప కళాకారుల బతుకులలో వెలుగులు నింపాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని చిత్తశుద్ధి లేదని తేట తేలమైందని, కళాకారులందరూ ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి కూడా సిద్ధమవలసినటువంటి సమయం ఆసన్నమైందని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు,వెంటనే రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చలు జరిపించి,ఉద్యోగాల ప్రక్రియ వేగవంతం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తూ ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోని కళాకారులను కలుపుకొని చలో రవీంద్ర భారతినీ కూడా ముట్టడిస్తామని తెలిపారు. ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధమై ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఆటపాట పాడిన కళాకారులం ఆనాటి తెలంగాణ ఉద్యమాన్ని ఊపిరిగా నమ్ముకుని బతికినటువంటి నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని, లేని యెడల తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ర్యాలీలు, రాస్తారోకోలు, చేపడతామని హెచ్చరించారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### పి.ఆర్.టి.యు సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి




**నస్పూర్(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటిన తర్వాత కూడా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆదివారం రోజున నస్పూర్ లోని ఎంఎం గార్డెన్‌లో నిర్వహించిన పి.ఆర్.టి.యు జిల్లా సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి,అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ఒక శాపంగా మారిందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. నూతన పిఆర్సి విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయులకు ,పెన్షనర్లకు ఉచిత వైద్యం అందించేలా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పూర్తి సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.పిఆర్సి అమలు,సిపిఎస్ రద్దు, డిఏ బకాయిల చెల్లింపు విషయంలో సెప్టెంబర్ 1న పిఆర్టియు చేసిన సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో తలపెట్టిన ధర్నా నివేదిక తెప్పించుకొని అమలు చేస్తామని అనడం సంతోషం అని వెంటనే నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులతో ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్, పిఆర్సి కమిషన్ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు కొట్టే శంకర్, ప్రధాన కార్యదర్శి బచ్చ మోహన్ రావు, గౌరవ అధ్యక్షుడు కొండా జనార్ధన్,మహిళా అధ్యక్షురాలు జనగామ ఉమాదేవి, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూట్లు, బిట్లు, కీలల సమస్యలు పరిష్కరించలేని గుర్తింపు సంఘాలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్13(జనంసాక్షి):** కార్మికుల బూట్లు, సాక్సులు, యూనిఫాం క్లాత్, బిట్లు, కీలలు తదితర రక్షణ పరికరాల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి విమర్శించారు. ఆదివారం మందమర్రి యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాతన్‌పల్లి కేకే ఓసీపీ పరిధిలో క్వార్టర్లు లేని కార్మికులకు ఇంటి అద్దె చెల్లింపుపై ఒప్పందం జరిగినా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. చార్జర్, సేఫ్టీ ల్యాంప్ కార్మికులకు రావాల్సిన ల్యాంప్‌రూమ్ అసిస్టెంట్ తదితర సౌకర్యాలను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన బూట్లు, గరం కోట్లు, వాన కోట్లు తదితర హామీలను అమలు చేయాలని కోరారు. సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని, గత రెండేళ్లుగా పక్కన పెట్టిన రూ.6 వేల కోట్ల నిధులపై అసెంబ్లీలో చర్చించి అభివృద్ధి, లాభాల వివరాలను వెల్లడించాలని కోరారు. లేబర్ కమిషన్ ఆధ్వర్యంలో యూనియన్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున అన్ని యూనియన్లను సమానంగా ఆహ్వానించాలని, సభ్యత్వ డబ్బులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు జడల ప్రవీణ్, అసిస్టెంట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్, పిట్ సెక్రటరీలు బద్రి, ఆదర్శ్, నాగవల్లి శ్రీధర్, రేగుల శ్రీనివాస్, డి.హరీష్, జుట్టు అజయ్, కోడిమల్ల శ్రీనివాస్, ప్రశాంత్, యశ్వంత్, మైనింగ్ స్టాఫ్ నాయకుడు కుక్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రూ.10.80 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం



**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 13, (జనం సాక్షి):-** మండలంలోని వద్యాల్ గ్రామంతో పాటు లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.10.80 కోట్ల నిధులు మంజూరు చేయడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు చిత్రపటాలకు ఆదివారం రోజున పాలాభిషేకం నిర్వహించారు. వద్యాల్ గ్రామంలో డబుల్ లైన్ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో కూడిన సీసీ రోడ్డు, బైపాస్ రోడ్డు నిర్మాణంతో పాటు లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో డబుల్ లైన్ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే ఆయా పనులకు టెండర్లు కూడా పిలిచినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో కూచాడి శ్రీహరిరావు చేసిన కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమా భీమా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రామిరెడ్డి, లక్ష్మణ్ చందా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర నరేష్ రెడ్డి, వద్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్, రాచాపూర్ సర్పంచ్ బూసి ముత్యం, కనకాపూర్ సర్పంచ్ సంఘం రాజ్యలక్ష్మి రాజు, మాజీ జెడ్పీటీసీ నారా గౌడ్, మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, నారాయణ, గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోతారెడ్డి, మోహన్, రవిరెడ్డి, గ్రామ ప్రజలు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నల్లబెల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిట్టగడపల సాంబయ్య (సాక్షి), గౌరవ అధ్యక్షుడిగా చిర్ర రమేష్‌గౌడ్ (జనంసాక్షి), ప్రధాన కార్యదర్శిగా సట్ల రమేష్‌గౌడ్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా గంగిశెట్టి నాగభూషణ్ (వార్త), ఉపాధ్యక్షుడిగా సామల వీరన్న (నవతెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మిట్టగడపల సాంబయ్య మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బొద్దుల సాంబమూర్తి, కడియాల ప్రవీణ్, పెద్దబోయిన బిక్షపతి, మేకల మహేష్, మొగిలి కుమార స్వామి, రామిని నాగరాజు, గండు శీను పాల్గొన్నారు.

# సమీకృత పాఠశాలకొరకు 7వ రోజుకు చేరిన దీక్ష



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 13,(జనంసాక్షి ),** సమీకృత గురుకుల పాఠశాల సాధన జేఏసీ కన్వీనర్ ఎలగందుల తిరుపతి, తెలిగె రమేష్, పుల్గం దామాజీ, ఆల్ తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ సుంపుటం సాయికిరణ్ నిర్వహిస్తున్న ఈ సాధన దీక్షకు 7వ రోజులు కు చేరిందని , పెంచికల్ పేట్ మండల కేంద్రంలోనే సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి అవసరమైన 25, ఎకరాల ప్రభుత్వ భూమిని సంబంధిత శాఖ అధికారులు వెంటనే గుర్తించి కెటాయించాలని ఈ విషయంలో స్థానిక మీూ, మీూజ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య చిక్కుముడి విప్పి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భక్తు.రామ్ చందర్, శేక్‌ఉ.స్మాన్, ఉప సర్పంచ్ టాకిరే. అనిల్, నాయకులు లోన్కరి.రమేష్, అల్లూరి.రాజు, కుకిడే. రాజేశ్వర్, గణపురం. నాగేష్, జునగరి. మదుకర్, చప్పిడే. సత్యనారాయణ, డొకే నారాయణ, పాగిడి. అనంత్ రావ్, బండి ప్రభాకర్, తెలిగే రాజన్న, చౌదరి. తిరుపతి, తెలిగే సత్యనారాయణ, మండల సాధన సమితి కన్వీనర్ బిట్టి. శ్రీనివాస్, పోట్టే. నరేష్, ఎల్కరి లచ్చన్న, తోట.రాజ్ కుమార్, వివిధ గ్రామాల యువత, ప్రజలు పాల్గొన్నారు .

**నేడు చలో కాఘజ్ నగర్**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎల్కపల్లి శివారులోని 61 సర్వే నెంబర్ లో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి, సమీకృత గురుకుల పాఠశాల నిర్మించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, ప్రజలు కలిసి స్థానిక మీూ, మీూజని కలవడానికి సోమవారం రోజున అందరి అభిప్రాయంగా నిర్ణయించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు, విద్యార్థులు, మహిళలు, అన్ని వర్గాల వారు ఏకాబి ప్రాయంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

# చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## ఆదివాసి జేఏసీ మండల శాఖ అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ



**మంగపేట, సెప్టెంబర్ 13(జనంసాక్షి)** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఆత్యాచారాల నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ మండలశాఖ అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ఒక నిరుపేద ఆదివాసి ఆడబిడ్డ ఊకె శిరీష పై జరిగిన దుశ్చర్య అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున తక్షణమే కోటి రూపాయల ఆర్థిక సహాయంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన కోరారు.

# కేశవాపూర్ రజక సంఘం అధ్యక్షులుగా ముప్పు రమేష్ బాబు



**ఎలుకతుర్తి సెప్టెంబర్ 13(జనంసాక్షి)** కేశవాపూర్ రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా ముప్పు రమేష్ బాబు (లగ్గన్న) ఎన్నుకున్నట్లు గ్రామ రజక సంఘం తెలిపారు మీరు ఎన్నిక పట్ల గ్రామస్తులు కులస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ సాల్వతో సన్మానించారు మాజి సర్పంచ్ ఈర కృష్ణవేణి మహేందర్ మాట్లాడుతూ లగ్గన్న తో నైపుణ్యం కలవాడని ఆయన ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేశారు రజకుల కోసం సంక్షేమ పథకాలు చేయడంలో దిట్టా అన్నారు ఈ ఎన్నికపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు. సాల్వతో సన్మానించి బొకే అందించారు కార్యక్రమానికి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఈనుగాల శ్రీనివాస్. గౌడ్ సంగం అధ్యక్షులు తీగల విక్కి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈర దయాకర్. పోలు కుమార్ గడిపి నాగరాజు ఈర ప్రభాకర్ ముప్పు సంపత్ మొదలగు వారు పాల్గొన్నారు..

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 13,(జనంసాక్షి )** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# జే. రవీందర్ సేవలు చిరస్మరణీయం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్13(జనంసాక్షి):** బీఆర్ఎస్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు స్వర్గీయ జే. రవీందర్ సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆదివారం మందమర్రి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రవీందర్ సంతాప సభలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ట్రేడ్ యూనియన్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు రవీందర్ సేవలను స్మరించుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున బాల్క సుమన్ కుటుంబ సభ్యులకు సంతాప సందేశాన్ని అందించారు.

# వినాయక మండపాల సెట్టింగ్స్ అదుర్స్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** వినాయక నవరాత్రి ఉత్సవాలు ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు భక్తులు ఉత్సాహం చూపుతున్నారు. గతం కంటే మరింత ఎక్కువ సంఖ్యలో వినాయకులను ప్రతిష్టించి పూజించేందుకు సన్నద్ధులవుతున్నారు. సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా భక్తులు తమ మండపాలను సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో వివిధ రకాల దేవాలయాల ఆకారాలతో కూడినటువంటి భారీ సెట్టింగ్స్ నిర్మించుకోవడం, అందరినీ ఆకట్టుకునే విధంగా మండపాలు ఉండేలా తీర్చిదిద్దుకోవడం కనిపిస్తుంది. నిజంగా దేవాలయాలకు వెళ్లి అక్కడ దేవున్ని దర్శనం చేసుకుంటే ఎలా ఉంటుందో అలాంటి అనుభూతి కలిగేలా లక్షలు వెచ్చించి వరంగల్ నగరంలో అద్భుతమైన సెట్టింగ్లతో వినాయక మండపాలను తీర్చిదిద్దడం జరుగుతుంది. వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో కాశీలోని శివాలయం సెట్టింగును ఇక్కడ వేశారు. సుమారు 20 రోజుల గా ఈ సెట్టింగ్ నిర్మాణం కోసం పనులు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి వెన్నో రకరకాల సెట్టింగులు వరంగల్ ట్రైసిటీస్లో దర్శనమిస్తున్నాయి.

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**చిట్యాల, సెప్టెంబర్13( జనం సాక్షి):** చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవలే బదిలి పై వచ్చి చిట్యాల సిఐగా బాధ్యతలు తీసుకున్న్ సతీష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ కొడారి అశోక్ మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు కొక్కుల సదానందం మాజీ పాక్స్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు నర్రా శివరామ కృష్ణ అల్లం రాజు బుర్ర మల్లేష్ గాజే శంకరయ్య ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్మేంట్ మిత్రురాలికి ఆర్థిక సహాయం

### 10వ,తరగతి, 1992-93. క్లాస్మేంట్ మిత్రులు



**గూడూరు,సెప్టెంబర్13(జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండలం గోవిందపురం గ్రామానికి చెందిన దారావత్ విజయ అప్పరాజుపెల్లి గ్రామంలో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న విజయ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆమె స్వస్థలమైన అమనగల్ కు వెళ్లి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన 1991-92 10వ,తరగతి గూడూరు క్లాస్మేంట్ మిత్రబృందం. అనంతరం ఆమె చిత్రపటం వద్ద పూలు చల్లి సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం గూడూరు ఉన్నత పాఠశాల లో విద్యానభ్యసించిన 10వ,తరగతి క్లాస్మేంట్ మిత్రులసహకారంతో రూ. 50,000 వేలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా మిత్రులు మాట్లాడుతూ మన క్లాస్మేంట్ మిత్రురాలిని కోల్పోవడం చాలా బాధాకరమని,విజయ కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటామని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరే పాపయ్య, దారవాత్ భద్రు, బత్తుల లక్ష్మణ్, నూకల ఉపేందర్, ఈసం రమేష్, చుంచ బాలయ్య,రజిత, సుజాత, బెతం లక్ష్మి నారాయణ, ఎండీ రహమాత బాబా,సీతారాం, చెన్న బోయిన లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గురుగుల నిమజ్జనం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13, (జనంసాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆదివారం పొలాల అమావాస్య సందర్భంగా మూడో రోజు నేతకానీ సామజిక వర్గం గురుగుల నిమజ్జనం చేశారు. నేతకాని ఆడపడుచులు సామూహికంగా గురుగులతో శోభయాత్ర నిర్వహించారు. డీజే చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ, మరాఠి భాషలో పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా స్థానిక చెరువుల్లో గురుగులను నిమజ్జనం చేశారు. దీనితో నేతకానీ సామజిక వర్గ అతి ముఖ్యమైన చివరి ఘట్టం పూర్తయింది. పొలాల అమావాస్య (పోలాల) వేడుకల్లో ఆఖరి రోజు చెరువులో గురుగులు అంపి నిమజ్జనం చేసి, అక్కడి మట్టితో గౌరమ్మను ప్రతిష్టించారు. ప్రకృతి మాత అయిన భవానీ దేవికి (గౌరమ్మకు) పూజలు చేసి, తమ పిల్లలకు, కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. గౌరమ్మ చుట్టూ ఆడబిడ్డలందరూ గుండ్రంగా తిరుగుతూ జానపద పాటలు పాడటం, కోలాటాలు ఆడటం చేశారు. ఇది రాబోయే విశిష్టమైన బతుకమ్మ, దసరా పండుగలకు స్వాగతం పలికే సంకేతంలా ఉంటుందన్నారు. మానవాళికి జీవనాధారమైన చెరువు నీటిని, పంటలు ఇచ్చే మట్టిని దైవంగా భావించి పూజించడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశం. సొంత ఊరికి వచ్చిన ఆడబిడ్డలందరూ కలిసి ఊరి చెరువు గట్టున ఒక చోట చేరి కష్టసుఖాలు పంచుకుంటూ పాటలు పాడటం వల్ల సఖ్యత, ఆనందం పెరుగుతాయి. చెరువు మట్టితో గౌరమ్మను చేసి ఆరాధించే ఈ అందమైన సంప్రదాయం పొలాల పండగ.

## కళాకారుల బతుకులతో ఆటలాడుతున్న ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం

### శాసనసభలో కళాకారులపై కపట ప్రేమను చూపుతున్న సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు



**ములుగు,సెప్టెంబరు13(జనం సాక్షి):-** సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కోసం మేనిఫెస్టోలో పెట్టిన జీవోను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం. త్వరలోనే రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చలు జరపాలని. సీఎం రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేస్తున్నాం.లేకపోతే 33 జిల్లాల కళాకారులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతూ చలో రవీంద్ర భారతి ముట్టడిస్తామని హెచ్చరిస్తూ. డిమాండ్ చేస్తున్నాం. **కాలయాపన వద్దు కళాకారుల ఉద్యోగాలు ముద్దు** తెలంగాణ ఉద్యమంలో గోసి గొంగడి వేసి ఊరు ఊరు తిరిగి పోరుపాటలతో తెలంగాణ ధూంధాం చేసి మా జీవితాలను త్యాగం చేసినటువంటి కళాకారులను ఆనాడు ఆట పాట ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తమదైన ముద్ర వేసిన పాత్ర కళాకారులది అని అన్నారు. కానీ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలు సాంస్కృతిక సారధిలో ఇచ్చి చేతులు దులుపుకున్నారు... అసలైన అర్హులైన నిజమైన కళాకారులకు తీరని అన్యాయం జరిగింది. అని తెలిపారు అదేవిధంగా సాంస్కృతిక సారధి పే కూడా కేసులు వేయడం కూడా జరిగింది. అయినా కూడా ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు కళాకారులకు మొండి చేయి చూపించింది. పోనీ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల రోజులలోనే మీకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వం గుర్తించి కళాకారులను ఆదుకుంటామని వెయ్యి ఉద్యోగాలు ఇస్తామని కూడా మాట ఇవ్వడం జరిగింది గాంధీభవన్ల లో మేనిఫెస్టోలో కూడా పెట్టినారు ఆనాటి పిసిసి అధ్యక్షులు ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాటై రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న కూడా ఎంతోమంది ఎమ్మెల్యేలను, మంత్రులను, అధికారులను కలిసిన లాభం లేకుండా పోయింది.ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అర్హులైన కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం. నిన్న జరిగిన శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కళాకారులను ఆదుకుంటామని కాలయాపన మాటలు చెపుతున్నాడు తప్ప కళాకారుల బతుకుల లో వెలుగులు నింపాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని చిత్తశుద్ధి లేదని తేట తేలమైంది కాబట్టి కళాకారులందరూ ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి కూడా సిద్ధమవలసినటువంటి అవశ్యకత వస్తుంది.కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క,జూపల్లి కృష్ణారావు,వెంటనే రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చలు జరిపించి వెనువెంటనే ఉద్యోగాల ప్రక్రియ వేగవంతం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తూ ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోని కళాకారులను కలుపుకొని చలో రవీంద్ర భారతినీ కూడా ముట్టడిస్తామని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం. ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధమై ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఆటపాట పాడిన కళాకారులం ఆనాటి తెలంగాణ ఉద్యమాన్ని ఊపిరిగా నమ్ముకుని బతికినటువంటి కళాకారులకు మీరు మోసం చేసే దిశగా అడుగులు వేస్తే మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికి పాడే కట్టేంతవరకు పాటతోనే మీకు బుద్ధి చెబుతామని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే చర్యలు తీసుకోకపోతే మీ ప్రభుత్వానికి మీకు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ర్యాలీలు, రాస్తారోకోలు,చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## జీసిసి గ్యాస్ గోదాం తరాలిపోతుందని బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం

### కాంగ్రెస్ నాయకులుబుర్రి శివరాజు మండిపాటు

**మహాదేవపూర్: సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** మహదేవపూర్‌లోని జిసిసి గ్యాస్ గోదాం తరలిపోతుంది అనేపేరుతో బీఆర్ఎస్ నాయకులు నిన్నటి రోజున చేసిననిరసన ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా ఉందని మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రి శివరాజు తమ ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుబుర్రి శివరాజ్ తమ ప్రకటనలో తెలిపిన గ్యాస్ ఏజెన్సీ విషయంలో వాస్తవాలను తెలుసుకోకుండా రాజకీయలబ్ధి కోసంబీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనలు చేయడం సరికాదన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా ఎధావిధిగా కొనసాగుతుంది అని అన్నారు.కొన్ని ప్రజా సంఘాలు హెచ్‌పిగ్యాస్ మొద్దుపై డబ్బులు అధికంగా తీసుకుంటున్నారని సంబంధిత అధికారికి పిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారికి వివరణ కోరగా ఆకారణంగానే ఏజెన్సీకి ఈ వారం రోజులు అప్పజేపారు. ప్రజా ప్రభుత్వం ప్రజవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏజెన్సీ ద్వారా హెచ్పి గ్యాస్ సరఫరా చేస్తున్నరుఅని అన్నారు.ప్రజలమీద భారం పడకూడదని కొన్ని ప్రజా సంఘాలు చేసిన పోరాట ఫలితంగా కలెక్టర్ తాత్కాలిక ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఇది ప్రజలకు చెప్పకుండా ఏజెన్సీ మహాదేవపూర్ నుండి తరలిపోయిందిఅని ప్రజలను తప్పుదోవ పట్టియడం ఎంతవరకు సమంజసమని హెచ్చరి స్తున్నాని అన్నారు.గ్యాస్ సిలిండర్లకు అధిక వసూళ్లు



చేసినాదంట్లో మీపుట్టమధు వాటాఎంత స్థానిక బిఆర్ఎస్ లీడర్ల వాటాఎంత వాటాల కోసమేనా ఈ రాదంతం చేస్తున్నారా. బిఆర్ఎస్ నాయకులకు ప్రజల పై ప్రేమ అభిమానాలు ఉంటే అధిక వసూళ్లు చేయకుండా పోరాటం చేయండి. ఇలాంటి విషయాలలో మంత్రి బురదజాలటం ఎంతవరకు సమాజశం. ఇక్కడ జరిగే గ్యాస్ విషయాలపై మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజలకు ఏలాంటి ఇబంది కలగకుండా గ్యాస్ గోదాం ఎక్కడికి పోదుఅని మహాదేవపూర్‌లోనే ఉంటుంది అని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లునటించడం హాస్యాస్పదంగా ఉందని బుర్రి శివరాజ్ అన్నారు. గ్యాస్ ఏజెన్సీ విషయంలో ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించకుండా బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగాఖండిస్తున్నామని పేర్కొన్నారు. గ్యాస్ విషయంలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మంత్రి పై దృశప్రచారం చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ ప్రాంతానికి హెచ్పిగ్యాస్ గోదాంను ఏర్పాటు చేసిందే మంత్రివర్యులు అన్నది బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని సూచించారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** :విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని అనుగ్రహంతో జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని కోరారు. సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు.

